క్లుప్తంగా

సొసైటీ సభ్యుడికి బీమా సొమ్ము అందజేత

నూజివీడు: మండలంలోని జంగంగూడెం సొసైటీ సభ్యుడు దేవరగుంటకు చెందిన కొలుసు చిట్టిబాబు మృతిచెందాడు. దీంతో ఆయన భార్య ధనలక్ష్మికి శనివారం సొసైటీ చైర్మన్ పల్నాటి గంగాధరరావు, దేవరగుంట సర్పంచ్ పల్నాటి అనూషలు బీమా సొమ్ము రూ.లక్ష అందజేశారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి స్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు పల్నాటి రఘు పాల్గొన్నారు.

కానుకల లెక్కింపు

నూజివీడు(ఆగిరిపల్లి): స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, బస్టాండు సెంటర్‌లోని శివాలయం హుండీలను శనివారం లెక్కించినట్టు దేవదాయశాఖ ఈఓ ఎన్ భవాని తెలిపారు. ఆరు నెలల కాలానికి శోభనాచలస్వామి హుండీ కానుకల ఆదాయం రూ.2,21,122, శివాలయం హుండీ కానుకల ఆదాయం రూ.42,837 వచ్చినట్టు పేర్కొన్నారు.

సాయుధ దళాల పతాక నిధికి వితరణ



నూజివీడు: సాయుధ దళాల పతాకనిధికి నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు రూ.50 వేల చెక్కును ఏలూరు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాదరావుకు శనివారం అందజేశారు. డైరెక్టర్ మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీలోని ఎన్‌సీసీ క్యాడెట్లు సైనిక సంక్షేమానికి ఈ నిధిని సేకరించడం గర్వంగా ఉందన్నారు. ఎన్‌సీసీ ఆఫీసర్లు సీహెచ్ఎస్ఆర్ నవీన్‌కుమార్, సుబ్బలక్ష్మి, ఏఓ పి.ప్రదీప్‌కుమార్, వెంకటరావు పాల్గొన్నారు.

సైబర్ భద్రతపై అవగాహన ఉండాలి

మైలవరం: నిజ జీవితంలో సైబర్ భద్రతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని టీసీఎస్ సెక్యూరిటీ అనలిస్ట్ శ్రీవాత్సవ తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ – టూల్స్ అనే అంశంపై శనివారం శిక్షణ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు ముఖ్యంగా డిజిటల్ ప్రపంచంలో సరైన శిక్షణ, క్రియాశీలతతో ఏమి ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలన్నారు. సమాజంలో జరిగే హ్యాకింగ్, సైబర్ క్రైమ్స్ ఎలా అడ్డుకోవాలో వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు, ఐటీ విభాగాధిపతి డాక్టర్ బీ శ్రీనివాసరావు, ఎల్‌బీఆర్‌సీఈ సీఎస్ఐ కో–ఆర్డినేటర్ డాక్టర్ నాగాంజనేయులు, ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్స్ ఎం.విజయ్‌కుమార్, ఎం.రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

గంపలగూడెం: ఎరువులు, పురుగుమందుల షాపులు, సొసైటీలు, గ్రోమోర్ దుకాణాలలో నిర్వహించే వ్యాపారాలకు సంబంధించిన రికార్డును సక్రమంగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్ నాగమణెమ్మ తెలిపారు. గంపలగూడెంలో కోరమాండల్ దుకాణం, పీఏసీఎస్‌లను ఆమె శనివారం తనిఖీ చేశారు. వాటిలో రికార్డులు సక్రమంగా లేని కారణంగా విక్రయాలు నిలిపివేశారు. ఊటుకూరులో మిరప నర్సరీలను ఆమె పరిశీలించారు. నర్సరీ యాజమాన్యం తప్పకుండా విత్తన లైసెన్సు తీసుకోవాలని ఆదేశించారు. తిరువూరు ఏడీఏ కెనడీ, వ్యవసాయాధికారి బి.సాయిశ్రీ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



రెడ్డిగూడెం: మండల పరిధిలోని కొత్తరెడ్డిగూడెం సమీపంలో శనివారం ఉదయం మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని ఎస్సై శ్రీను పట్టుకున్నారు. లారీని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సరుకు మైలవరం నుంచి విస్సన్నపేట వైపు తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. లారీ డ్రైవర్‌తోపాటు సరుకు తరలిస్తున్న విస్సన్నపేటకు పెద్దిరెడ్డి రామచంద్రరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్.కిషోర్ పీడీఎస్ బియ్యంగా ధ్రువీకరించినట్లు పేర్కొన్నారు.

అమర గాయకులకు స్వర నీరాజనం

విజయవాడ కల్చరల్: తెలుగు కళావాహిని, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ, శ్రీ కళాభారతి జీఆర్‌కే పోలవరపు సాహితీ సమితి ఆధ్వర్యంలో నెలవారీ కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన అమర గాయకులకు స్వర నీరాజనం కార్యక్రమం ఆకట్టుకుంది. గాయకుడు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో కె.దుర్గానాగమణి, మల్లాది స్వాతి, మాధవి, వడ్డాది కామేశ్వరి, షబానా, విజయశ్రీ గుప్తా, శ్యాం ప్రసాద్, సయ్యద్ ఆలీ, వెంకట్, సాంబశివరావు, ఘంటసాల, బాల సుబ్రహ్మణ్యం, భానుమతి పలు గీతాలు ఆలపించారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చిట్టిబాబు నిర్వహించారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్యం

ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: మారుమూల పల్లెల్లోని దీర్ఘకాలిక రోగులు వ్యయప్రయాసలకోర్చి ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే అవసరం లేకుండా రోగుల చెంతకే ప్రభుత్వ వైద్యులు వస్తున్నారని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండలంలోని వావిలాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య నిపుణులు ఈ శిబిరాల్లో రోగులకు ఉచిత వైద్య సేవలందిస్తారని, రక్తపరీక్షలు, ఇతర పరీక్షలు కూడా ఉచితంగానే పొందవచ్చని సూచించారు. అనంతరం ఆరోగ్య సురక్ష కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, వైస్ ఎంపీపీలు వెంకటనరసమ్మ, రాధాకృష్ణ, వావిలాల సర్పంచ్ అలవాల రాధ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి పాల్గొన్నారు.

మంచి మనసున్న సీఎం వైఎస్ జగన్

జి.కొండూరు: ప్రజల ఆరోగ్యంపై ఇంతలా ఆలోచించే ముఖ్యమంత్రి బహుశా ఏ రాష్ట్రంలో కనిపించరని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లాంటి మంచి మనసున్న వ్యక్తి మన రాష్ట్రానికి సీఎం కావడం మనందరి అదృష్టమని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండల పరిధి కట్టుబడిపాలెం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన శనివారం ప్రారంభించారు.

పైసా ఖర్చులేకుండా వైద్యసేవలు

నూజివీడు: ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పైసా ఖర్చులేకుండా వైద్య సేవలను అందిస్తోందని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు మండలం మొర్సపూడిలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులను అందుబాటులోకి తెచ్చి ఎంఎల్‌హెచ్‌పీలను నియమించామని తెలిపారు. 104 వాహనం ద్వారా ప్రతి గ్రామంలో నెలకు రెండు సార్లు వైద్యులు వచ్చి అనారోగ్యంతో బాధపడేవారికి పరీక్షలు చేసి మందులను ఉచితంగా ఇస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన రోగులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు చూపించుకున్న వారికి మందుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శెట్టిపల్లి హరి రామకృష్ణ ప్రసాద్, డెప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ దయాల ఆశా, ఎంపీపీ శిరీష, జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణంరాజు, సొసైటీ అధ్యక్షుడు బెజవాడ రాజు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, సంక్షేమానికి ప్రాధాన్యం

చాట్రాయి: ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న వైద్య సేవలు ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఏపీ కో–ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. మండలంలోని చీపురుగూడెంలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబిళ్లనేని సరోజని, ఎంపీటీసీ సభ్యుడు స్వరూపారాణి మండల ప్రత్యేక అధికారి పి.సుందరి, వైద్యులు వైష్ణవి, కిరణ్మయ్ విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, దుర్గాప్రసాదు, జ్యోతి వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీనివాసరావు, వసంతరావు పాల్గొన్నారు



తిరువూరు మండలం వావిలాలలో ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

పేదలకు వైద్యం అందించడమే ధ్యేయం

ఇబ్రహీంపట్నం: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని త్రిలోచనాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించి వైద్య శిబిరాల ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, సర్పంచ్ భూలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు రాధ, తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమగ్ర ఆరోగ్య సంరక్షణకు చిరునామా

ముసునూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల సమగ్ర ఆరోగ్యానికి సంరక్షణ అందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ రాజా నాయన అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మండల టీమ్–2 అధికారి, తహసీల్దార్ దాసరి సుధ అధ్యక్షతన శనివారం బలివే యూపీ స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు కరీముల్లా, కిరణ్ కుమార్, సురేష్, స్వప్న సింధు 432 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి చేతుల మీదుగా 14 మందికి కళ్లజోళ్లు అందజేశారు. సర్పంచ్ రావు ప్రవీణ సుధాకర్, ఎంపీటీసీ రాటాలు, బలివే దేవస్థాన చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య భద్రత

కొత్తపల్లి(గంపలగూడెం): పేదల ఆరోగ్య భద్రత కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం చేపట్టిందని ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. గంపలగూడెం మండలం కొత్తపల్లిలో సచివాలయం వద్ద శనివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ నరేడ్ల ఓగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వంగల వైకుంఠం, తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పుట్రేలలో..

పుట్రేల (విస్సన్నపేట): ప్రజారోగ్య పరిరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండలంలోని పుట్రేల గ్రామ సచివాలయం–1 పరిధిలో స్థానిక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రాంభించారు. వైద్యపరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ కారుమంచి స్వాతి, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ అనుమోలు శివబాజీ, రైతుసలహామండలి జిల్లా చైర్మన్ దోర్నాల దామోదరరెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి పాల్గొన్నారు.



త్రిలోచనాపురం ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత



గంపలగూడెం మండలం కొత్తపల్లిలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



కట్టుబడిపాలెంలోని వైద్య శిబిరంలో బోర్డుపై సంతకం చేస్తున్న ఎమ్మెల్యే వసంత



పుట్రేలలో వైద్యపరీక్షలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



బలివేలో కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



నూజివీడు మండలం మొర్సపూడిలో గ్రామస్తుడి ఆరోగ్యాన్ని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రతాప్

జగనన్న ప్రభుత్వం చేసిన మేలు వివరించాలి

ఎమ్మెల్యే రక్షణనిధి

విస్సన్నపేట: గడప గడపకు వెళ్లి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను, ఆయా కుటుంబాలకు చేసిన మేలును వివరించాలని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్థానిక ఏఎంసీ గోడౌన్ వద్ద 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమం గురించి మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లకు శనివారం తెలియజేశారు. పార్టీల కతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడిగా భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షుడిగా నెక్కళపు కుటుంబరావు కొనసాగుతారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ నాగమల్లేశ్వరి, సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ అనుమోలు శివబాజీ, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

మునుకుళ్ళ(తిరువూరురూరల్): వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేయాలని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి అన్నారు. మండలంలోని మునుకుళ్లలో శనివారం వైఎస్సార్ సీపీ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మళ్లీ జగనన్నే సీఎం కావాలి అనే నినాదంతో పనిచేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి



మునుకళ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఆహార నియమాలు పాటిస్తే మధుమేహం దూరం

మైలవరం: సరైన డైట్ పాటిస్తే మధుమేహం పూర్తిగా నయమవుతుందని వీజేఆర్ డయాబెటిక్స్ స్పెషాలిటీస్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ కే వేణుగోపాలరెడ్డి తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో వీజేఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మధుమేహంపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. డాక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మధుమేహం చాపకింద నీరులా సోకే వ్యాధి అన్నారు. ఈ రోజుల్లో తక్కువ వయస్సు ఉన్న వారిని సైతం ఈ వ్యాధి వేధిస్తోందన్నారు. మధుమేహాన్ని వ్యాధిగా భావించవద్దని, ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే అన్నారు. సరైన ఆహార నియమాలు పాటించి ఎక్కువ కాలం జీవిస్తున్న వాళ్లు ప్రపంచంలో చాలా మంది ఉన్నారని తెలిపారు. మధుమేహం గుర్తించడం ఎలా, లక్షణాలు ఏమిటి, ఇది రాకుండా ఏమీ చేయాలి తదితర అంశాలను వివరించారు. ఇది రాకుండా చూసుకోవాలని, వచ్చిందంటే అదుపు చేయడం చాలా కష్టం అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే హరినాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి. శివహరిప్రసాద్, ఇన్‌చార్జి ఎస్.ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

10లోపు ఈ-క్రాప్ నమోదు చేయాలి

తిరువూరురూరల్: ఖరీఫ్ సీజన్లో పంటలు సాగుచేసే రైతులు విధిగా ఈ నెల 10వ తేదీ లోపు ఈ–క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని తిరువూరు మండల వ్యవసాయాధికారి పద్మ కోరారు. ఈ–క్రాప్‌లో నమోదుతో పాటు ఈకేవైసీ చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఖరీఫ్ పంటల విక్రయానికి, వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకానికి, సున్నా వడ్డీపై పంట రుణాలు పొందడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రోడ్లపై వ్యర్థాలు తొలగించాలి

తిరువూరు: పట్టణ శివారులోని అక్కపాలెం రోడ్డులో చెత్తాచెదారం, వ్యర్థాలు తొలగించాలని సీపీఎం పట్టణ కమిటీ కోరింది. పట్టణంలో సేకరించిన చెత్త, జంతు కళేబరాలు, కుళ్లిన మాంసం, కోళ్ల వ్యర్థాలను మల్లమ్మ చెరువు ప్రాంతంలో పారబోస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతూ ఆ రోడ్డులో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని ఆ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వెంకట్రావు, రాము పేర్కొన్నారు. నగర పంచాయతీ అధికారులు వెంటనే చెత్తను తొలగించాలని కోరారు.

సంఘాల్లోలేని మహిళలను గుర్తించాలి



ఆగిరిపల్లిలో మాట్లాడుతున్న ఏరియా కోఆర్డినేటర్ విజయకుమారి

నూజివీడు(ఆగిరిపల్లి): గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా లేని మహిళలను గుర్తించాలని వైఎస్సార్ క్రాంతిపథం ఏరియా కో–ఆర్డినేటర్ వైడీ విజయకుమారి పేర్కొన్నారు. ఆగిరిపల్లి మండలం వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో శని వారం గ్రామ అధికార పునరుద్ధరణ కార్యక్రమం (వీపీఆర్‌పీ)పై స్వయం సహాయక సంఘాల వారికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో విజయకుమారి మాట్లాడుతూ జాబ్‌కార్డు లేని కుటుంబాలను, జాబ్ కార్డులో లేని సభ్యులను గుర్తించాలని, మెరుగైన జీవనోపాధులను గుర్తించాలని సూచించారు. ఏపీఎం బొలగాని రామకృష్ణ, మండల సమాఖ్య కోశాధికారి షేక్ మున్ని, స్త్రీనిధి మేనేజర్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భరోసా కల్పించిన ప్రభుత్వం

ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్

మైలవరం: పేదల జీవితాలకు భరోసా కల్పించింది వైఎస్సార్ ప్రభుత్వం అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక శాసన సభ్యుని కార్యాలయంలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి అనే కార్యాక్రమానికి సంబంధించి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్టోబర్ 11 నుంచి నవంబర్ 20 వరకు జరగబోయే భారీ కార్యక్రమమే ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి? అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం నవరత్నాలను నూరు శాతం అమలు చేశారన్నారు. ప్రతి నెలా ఉదయాన్నే ఇంటి వద్దనే లబ్ధిదారులకు పింఛన్లు అందుతున్నాయన్నారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు, గృహాలు ఇచ్చినట్లు తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రతి గడపకూ తెలియజేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన సీఎం జగన్

జి.కొండూరు: గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. జి.కొండూరు కమ్యూనిటీ హాలులో 'ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి'(వై ఏపి నీడ్స్ జగన్) అనే కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం విధి విధానాలపై పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు ,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి అనే నినాదంతో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరించాలని కోరారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి సన్నాహక సమావేశంలో ప్రతి గడపలో సగర్వంగా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందించామని తెలియజేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు. రెడ్డిగూడెంలో శనివారం జరిగిన ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి సన్నాహక కా ర్యక్రమంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ విజయభాస్కరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుపతిరావు, వైస్ ఎంపీపీ రాబర్టు, సర్పంచ్ రాణి పాల్గొన్నారు.



మైలవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



జి.కొండూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్

బాల్యవివాహాలను అరికట్టే బాధ్యతలు ఎమ్మెస్కేలకు

తిరువూరు: ఇకపై బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థాయిలో మహిళా సంరక్షణ కార్యదర్శులకు(ఎమ్మెస్కేలు) పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి తెలిపారు. తిరువూరు షాదీఖానాలో డివిజన్ స్థాయిలో ఎమ్మెస్కేలకు బాల్య వివాహ నిరోధక చట్టంలో మార్పులపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. జీఓ 31 ప్రకారం ఎమ్మెస్కేలకు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు క్రమం తప్పకుండా నెరవేర్చాలని, బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఆ వివాహం నిలుపుదల చేయించాలని సూచించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బడేమియా ఎమ్మెస్కేలకు ప్రభుత్వం కల్పించిన అధికారాలను వివరించారు. ఐసీడీఎస్, పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖలతో సమన్వయం చేసుకుంటూ మహిళా సంరక్షణ కార్యదర్శులు బాల్యవివాహాలను నిరోధించాలని సూచించారు. తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సత్యవతి అధ్యక్షతన జరిగిన సదస్సులో బచ్‌పన్ బచావో రాష్ట్ర కో–ఆర్డినేటర్ తిరుపతిరావు, బాలల హక్కుల ఫోరం సభ్యుడు ఫ్రాన్సిస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఆదిలక్ష్మి

162 మందికి ఉచిత పాస్‌పోర్టు రిజిస్ట్రేషన్

మైలవరం: స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన ఉచిత పాస్‌పోర్టు మేళాలో 162 మందికి పాస్‌పోర్టులు రిజిస్ట్రేషన్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఉచిత మెగా పాస్‌పోర్టు మేళా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన వారు ఎవరైనా ఉంటే సెల్ నంబర్ 78099 55599లో సంప్రదించాలని పేర్కొన్నారు. సమావేశం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన లియో గ్లోబల్ ఒవర్సీస్, విజయవాడ మేనేజర్స్ అబ్బాయ్ చౌదరి, మల్లికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చేపుడు ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు.



డిగ్రీ కళాశాలలో పాస్‌పోర్టులు పొందిన విద్యార్థులతో నిర్వాహకులు

ఆర్‌ఎంపీలకు బీఎల్‌ఎస్‌పై శిక్షణ

తోటమూల(గంపలగూడెం): గుండెపోటు ఇతర అత్యవసర వ్యాధులు సంభవించినప్పుడు రోగిని హాస్పిటల్‌కు తరలించే ముందు అత్యవసరంగా చేయవలసిన వైద్యపరమైన అంశాలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేక వైద్య నిపుణులు దినేష్‌కుమార్ తెలిపారు. ఆస్టర్ రమేష్ అమరావతి హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని తోటమూల ఎస్ఆర్ గార్డెన్‌లో మండల పరిధిలోని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు ప్రైవేటు నర్సింగ్ హోంలో పనిచేసే నర్సులకు 'బేసిక్ లైఫ్ సపోర్టు' నందు శిక్షణ ఇచ్చారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మానిక్విన్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ పొందిన వారు అత్యవసర సమయంలో వైద్యం అందుబాటులో లేని వారికి ఫస్ట్‌ఎయిడ్ ఇవ్వడం ద్వారా ఎంతో విలువైన ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. జనరల్ మేనేజర్ కోనేరు కోటేశ్వరరావు, 70 మంది ఆర్‌ఎంపీలు, ప్రైవేటు ఆస్పత్రుల కాంపౌండర్లు, నర్సులు పాల్గొన్నారు.



తోటమూలలో ఆర్‌ఎంపీలకు శిక్షణ

దాతల సేవలు అభినందనీయం

ముసునూరు: సొంత గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం పలు రకాల వస్తువులను అందించడం అభినందనీయమని ఎంఈఓ బీవీ సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని చింతలవల్లి శివారు గోగులంపాడుకు చెందిన ప్రవాసాంధ్రులు సిరిపురపు కేశవరావు కుటుంబ సభ్యులు శనివారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు భోజనాలు ఏర్పాటు చేసి, తాగునీటి బాటిల్స్ పంపిణీ చేశారు. మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు, పాఠశాల ప్రహరీ గేటు ఏర్పాటు చేయిస్తామని దాత సిరిపురపు యోగవల్లి హామీ ఇచ్చారు. పాఠశాల సమీపంలోని తమ ఖాళీ స్థలాన్ని బాగుచేయించి, తాత్కాలిక ఆట స్థలంగా కేటాయిస్తామని చెప్పారు. దాతను హెచ్ఎం రామరాజేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు.



చిన్నారులకు బహుమతులను అందజేస్తున్న దాత